# భారతం ఈనాడూ ఉంది




పర్వత ప్రాంతాలలో దొరికినది తింటూ సాత్వికంగా కాలం గడిపే ముని-శమీకుడు. ఆ దేశానికి రాజు పరీక్షిత్తు. అతడొకనాడు సరదాగా వేటకి వచ్చాడు, ఆ పర్వత ప్రాంతాలకి. అలిసిపోయాడు. ఎదురుగా కనపడ్డ శమీకుడి మీద తన అతిథి సత్కారాల బాధ్యత పెట్టాడు.

పర్వత ప్రాంతాలలో ప్రశాంతంగా జీవించే ఆ ముని, తనకు మర్యాదలు చేయవలసిన అవసర

మేముందనే ఆలోచన రాలేదు ఆ
రాజుకి. ఆ అహంకారం అలాం

దలూ చెయ్యాలి.
తన లోకంలో తానున్న శమీ



డా॥ సి. ఆనందారామం

టిది! రాజుకే కాదు- రాజోద్యోగులకీ, రాజపరివారానికీ, అందరికీ ఆ మారుమూల కొండల్లో నివశించే ఆ అమాయక జనులే సకల మర్యా

కుడు రాజు ప్రదర్శిస్తున్న అహంకారాన్ని లక్ష్యపెట్టలేదు. అతనికి మర్యాదలూ చెయ్యలేదు. రాజు ఊరుకుంటాడా? అతని మెడలో

చచ్చిన పామును వేసి అవమానించాడు.

శమీకుడు కొడుకు శృంగి. తండ్రిలాంటి సాత్వికుడు కాడు. "నా తండ్రిని అవమానించిన ఆ దుర్మార్గుణ్ణి 'విషసర్పాలు' అనే నా అనుచరులతో వారం రోజులలో నాశనం చెస్తా" నని శపథం పట్టాడు.

శమీకుడు, "ఆయన మంచివాడే. ఏదో అలసటలో అలా అవమానించాడు" అని నచ్చజెప్పబోయాడు.

శృంగి వినలేదు. "ఎంత రాజైతే మాత్రం, మన కర్మాన మనం బ్రతుకుతుంటే మనను హింసించి, అవమానించే హక్కు ఎవరిచ్చారు?" అని వాదించాడు.

పెద్దవాడయిన శమీకుడిలో సంప్రదాయ దాస్యం పోలేదు. రాజంటే భయభక్తులున్నాయి. అంచేత తన కుమారుడు 'విషసర్పాల'నే తన అనుచరులతో రాజును హతమార్చబోతున్నాడనీ, జాగ్రత్తగా ఉండమనీ, వర్తమానం పంపించాడు.

రాజుకు అహంకారమున్నంత ధైర్యం లేదు. తన దుష్కృత్యాలే తన అంతరంగాన్ని దొలిచేస్తుండగా, అనేకమంది రక్షక భటులను కాపుంచుకొని ప్రత్యేకమైన ఒంటి స్తంభపు హర్మ్యాన్ని నిర్మించుకొని 'విష సర్పాల'నుండి కాపాడే 'మంత్రవేత్త' (ఆలోచన చెయ్యగలిగినవారు) లను చుట్టూ పెట్టుకొని అనుక్షణం భయంతో గడుపుతున్నాడు.

ఈ సృష్టికి మూలకర్త బ్రహ్మదేముడు. అతడు తన సృష్టి 'విష సర్పాల' విషానికి బలికాకుండా, కొందరు 'మంత్రవేత్త' లను ఏర్పాటు చేశాడు. వాళ్ళలో ప్రముఖుడు కశ్యపుడు. అతడు రాజును కాపాడే 'మంత్రవేత్త'గా బయలుదేరాడు.

'విషసర్పాల' లో ప్రముఖుడు తక్షకుడు. అతని దాడికి తిరుగు లేదు. అతడు రాజును నాశనం చెయ్యటానికి బయలుదేరాడు. కశ్యపుడు రాజును కాపాడే 'మంత్రవేత్త'గా బ్రహ్మచే నియమితుడైనాడని తెలిసింది. కశ్యపుడి 'మంత్రం' (ఆలోచన) ముందు తన 'విషం' పని చెయ్యదని తక్షకుడికి తెలిసిపోయింది.

కశ్యప, తక్షకులిరువురూ రహస్య సమాలోచనలకు దిగారు.

"ఆ రాజు దురంహకారి. అత

డిని నాశనం చేయ్యవలసిందే! నా దారికి అడ్డు రాకు" అన్నాడు తక్షకుడు.

"అదెలా కుదురుతుంది.'విషం' నుంచి విముక్తి కలిగించమని బ్రహ్మ నన్ను నియమించాడు. కర్తవ్యమంటే, కర్తవ్యమే మరి" అన్నాడు— రాజుగారియ్యబోయే బహుమతిని మనసులో తలుచుకొంటూ కశ్యపుడు.

కశ్యపుడి మనసు చదవగలిగాడు తక్షకుడు. "కాని ఇది 'శృంగి' ఆజ్ఞ! 'శృంగి'. అంటే ఎవరో తెలుసుగా?" అన్నాడు హెచ్చరింపుగా.

కశ్యపుడికి కొద్దిగా గుండెలు దడదడలాడాయి."కానీకర్తవ్యం!" అన్నాడు- ఈసారి కొంచెం నసుగుతూ.

తక్షకుడు నవ్వి, "రాజును కాపాడితే ఎంత బహుమతి వస్తుందనుకొంటున్నావ్?" అన్నాడు.

కశ్యపుడు తను కూడా బయటపడి మాట్లాడుతూ,"పదివేల మాడలయినా వస్తాయనుకొంటున్నాను" అన్నాడు.

తక్షకుడు నవ్వి, "ఓస్! పదివేలమాడలేనా? నేను ఇరవైవేల మాడలిస్తాను- తీసుకో! నా దారికి అడ్డు రాకు" అన్నాడు.

డబ్బు మూట మొలను దోపుకొన్నాడు కశ్యపుడు... ఆ మూట వంటికి తగిలేసరికి అంతరాత్మ చప్పున మూగదైపోయింది. ఆ బంగారు నాణేల గలగలల మధ్య 'కర్తవ్యం' మాట పూర్తిగా మరిచిపోయాడు. తక్షకుడికి దారి వదిలి తన దారి తాను చూసుకొన్నాడు.

తక్షకుడు జిత్తులమారి. ఎన్ని వేషాలైనా వెయ్యగలడు. విషసర్పంలా కాక, బ్రాహ్మణుల మధ్య బ్రాహ్మణుడిలా 'కానుక' లతో సహా రాజమందిరాన్ని ప్రవేశించాడు. బ్రాహ్మణుడి కానుక స్వీకరించాడు రాజు- అంతే! 'విషసర్పం' అతడిని నిలువునా భస్మం చేసింది.

కథ అంతటితో ముగిసిపోలేదు. రాజు మరణించినంత మాత్రాన రాచరికాలు తొలగిపోవు. వారసులు బయలుదేరతారు. రాచరికాలు ఎప్పటిలాగానే సాగుతాయి.

పరీక్షిత్తు కొడుకు జనమేజయుడు. తన తండ్రి 'విషసర్పం' చేత మరణించాడని తెలుసు

కొన్నాడు. మండిపడ్డాడు. సర్పాల నన్నింటినీ నాశనం చేస్తానని శపథం పట్టాడు. 'మంత్రవేత్త' లను రావించాడు. సర్పాలను నాశనంచేసే యజ్ఞానికి పూనుకొని 'మంత్రాల'తో సర్పాలనన్నింటినీ ఆహుతి చెయ్యసాగాడు.

ఈ 'ఉద్యమం' సంగతి తెలుసుకొని తక్షకుడు భయపడిపోయాడు. ముల్లోకాలకు నాయకుడైన ఇంద్రుడి శరణు వేడాడు. పెద్ద నాయకులలో ప్రముఖుడైన ఇంద్రుడికి తక్షకుడిలాంటి విషసర్పాల అవసరం ఎంతైనా ఉంది. ఆపదలో అతనికి అండగా నిలవకపోతే అవసరమైనపుడు అన్నింటికీ తెగించి రంగంలోకి రాడు. అంచేత ఇంద్రుడు తక్షకుడికి శరణు ఇచ్చాడు.

ఇంద్రుడి అండదండల మరుగున తక్షకుడున్నట్లు జనమేజయుడికి తెలియదు. అతడెంత ప్రయత్నించినా సాధారణ సర్పాలు ఆహుతవుతున్నాయే కాని తక్షకుడు దొరకటం లేదు.

సర్పాలకు నాయకుడు వాసుకి. తనవారు ఈ విధంగా ఆహుతయిపోవడం అతను భరించలేకపోయాడు.

వాసుకి చెల్లెలు జరత్కారి. వాసుకి దూరం ఆలోచించి జరత్కారిని జరత్కారుడనే బ్రాహ్మణ తపస్వి కిచ్చి పెళ్ళిచేసాడు. ఆ దంపతుల కొడుకే ఆస్తీకుడు. అతడు మునులలో మహా తపస్విగా ప్రఖ్యాతి పొందినవాడు.

తన వారిని కాపాడటానికి మధ్యవర్తిగా ఆస్తీకుణ్ణి రాజు దగ్గరకి పంపమని వాసుకి చెల్లెల్ని ప్రాధేయపడ్డాడు. ఉభయులకు కావలసిన వాడు గనుక ఆస్తీకుడి మాట చెల్లుతుందని అన్నాడు.

బ్రాహ్మణుణ్ణి పెళ్ళాడినా జరత్కారి సర్పజాతికి చెందినదే! తన వాళ్ళు నాశనమవుతోంటే చూసి సహించగలదా? మధ్యవర్తిగా వెళ్ళి 'శాంతి సంభాషణలు' జరిపి, ఎలాగైనా తన వారిని కాపాడమని ఆస్తీకుణ్ణి కోరింది.

మేనమామల మీద అభిమానంతో ఆస్తీకుడు సర్పయాగాన్ని ఆపుచెయ్యటానికి బయలుదేరాడు.

జనమేజయుడికి తక్షకుడి జాడ తెలిపింది. అతడు ఇంద్రుడి సంరక్షణలో ఉన్నాడని నమ్మకమైన వార్త అందింది. ఏం చెయ్యాలనే తర్జనభర్జనలు చెలరేగాయి.

"ఇంద్రుడు మూడు లోకాలకు నాయకుడు, అతడికి వ్యతిరేకంగా ఏం చెయ్యగలం?" అన్నారు కొందరు.

"ఎంత నాయకుడైతే మాత్రం 'విష సర్పాల'ను దగ్గిర ఉంచుకున్నాడని తెలిసి ఎలా ఊరుకుంటాం?" అన్నారు మరి కొందరు.

జనమేజయుడికి ఎంతో మండిపోతోంది.

ఇంద్రుడికీ, జనమేజయుడికి పైపై స్నేహాలకు కొరతలేదు. ఇద్దరి మధ్యా 'ఇచ్చిపుచ్చుకొనే' వ్యవహారాలు చాలానే ఉన్నాయి. పరస్పర గౌరవాలకు తక్కువలేదు. ఒక వంక తనతో స్నేహంగా చేయి కలుపుతూ, 'రాజకీయాలు' చర్చిస్తూ, మరొక వంక 'విష సర్పాల'కు ఆశ్రయమిచ్చే ఇంద్రుడి అసలు స్వరూపమేమిటో అంతుపట్టలేదు, జనమేజయుడికి.

చివరకు, "ఇంద్రుడితో సహా తక్షకుణ్ని నాశనం చేయండి" అని ఆజ్ఞాపించాడు మంత్రవేత్తలను.

బండారం బయట పడిన ఇంద్రుడు తక్షకుడితో సహా రాజుకు చిక్కబోయే సమయంలో వచ్చాడు ఆ స్తీకుడు.

'శాంతి' అన్నాడు. 'సామరస్యం' అన్నాడు. ఇంద్రుణ్ని, తక్షకుణ్ని ఆహూతి కాకుండా అడ్డుకున్నాడు.

ఏం చెయ్యాలో తోచలేదు రాజుకి. ఆ స్తీకుడికి 'సర్పాల' నాయకులపట్ల పక్షపాతం స్పష్టంగా కనిపిస్తున్నా, అతడు బ్రాహ్మణ వర్గానికి చెందినవాడు. అతన్ని తిరస్కరిస్తే తన మంత్రులలోనే కొందరు సహించరు. ఇది అంతఃకలహాలకు దారి తీస్తుంది. తన రాచరికం నిలుపుకోవాలంటే ఆ స్తీకుడి 'శాంతి' సందేశాన్ని గౌరవించటం తప్ప మరో మార్గలేదు.

జనమేజయుడు సర్పయాగం ఆపుచేసాడు. 'సర్పాల' నన్నింటినీ క్షమించానని ప్రకటించాడు. దేశంలో శాంతి భద్రతలు నెలకొన్నాయని ప్రచారం చేయించాడు.

అటు ఇంద్రుడూ, ఇటు జనమేజయుడు-తమ తమ నాయకత్వాలు నిలుపుకొన్నారు.

అటు కశ్యపుడు, ఇటు ఆ స్తీకుడూ- గౌరవమన్నన అందుకొన్నారు.

అసలైన సర్పనాయకులు తక్షకుడు, వాసుకి బ్రతికి బయటపడ్డారు.

కానీ, అన్నివిధాలా అన్యాయమై ఆహుతయి పోయినవి పాపం-సాధారణ సర్పాలు! •